క్లుప్తంగా

94 శాతం పింఛన్ల పంపిణీ



అనిగండ్లపాడు: మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం 94 శాతం పైగా పూర్తయినట్లు ఎంపీడీఓ ఎస్వీ ప్రసాద్ తెలిపారు. మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో కొత్తగా వచ్చిన పింఛన్లు సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జాన్ మియా, అమ్మవారి ఆలయ డైరెక్టర్ కోలా రామారావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల గృహాల సందర్శన



ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): మండలంలోని ముండ్లపాడు గ్రామంలో శనివారం గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలల నుంచి 2 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారుల గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించటంతో పాటు 6 నెలల వరకు తల్లిపాలు, 24 నెలల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం గురించి వివరించారు. ఆరోగ్య సిబ్బంది రాఘవ ప్రభ, సుజాత, ఎంఎస్‌కె.నాదగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నందిగామ: మండలంలోని మాగల్లు గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కామినేని రవిశంకర్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. శంకర కంటి ఆసుపత్రి, కొమ్మినేని ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభిస్తారని తెలిపారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

చందర్లపాడు(నందిగామ టౌన్): చందర్లపాడు గ్రామంలోని వాసిరెడ్డి కోటయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986–87 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు రోహిణి పేర్కొన్నారు. పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే ఆట వస్తువులను శనివారం హెచ్ఎం, పీఈటీ శ్రీనివాసరావులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరివరప్రసాద్, శ్రీలత, అంజనాదేవి, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరావు, సైదా, అప్పారావు, సురేష్, రాంబాబు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై గర్భిణులకు అవగాహన

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లిలోని పలుఅంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతల పోషకాహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసీడీఎస్ ఈలప్రోలు సెక్టార్ సూపర్‌వైజర్ రమాదేవి శనివారం అవగాహన కల్పించారు.జూపూడిలో అంగన్‌వాడీ కార్యకర్త నిర్మల గర్భిణులకు పోషణ కిట్లు అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

ఏ.కొండూరు: మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన జి.సోమిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినట్లు పీఏసీఎస్ చైర్మన్ అత్తునూరి వెంకటరెడ్డి శనివారం తెలిపారు. పీఏసీఎస్ సంఘ సభ్యుడు మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు మృతుడి కుటుంబానికి అందించామన్నారు.

ముగిసిన జై సంతోషిమాత జయంతి ఉత్సవాలు

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురంలో కొలువై ఉన్న జై సంతోషిమాత జయంతి ఉత్సవాలు శనివారం ముగిశాయి. గత నెల 30వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన అమ్మవారి జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేషంగా వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. చివరి రోజు వేలాది మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ఆవరణలో కమిటీ అధ్యక్షుడు చిన్ని చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తజనం నిరంతరం తోడ్పాటునందిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తరలివచ్చిన భక్త జనానికి అమ్మవారి కృపాకటాక్షాలు లభించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి అలంపూరు విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను
- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళులు
- సేవా కార్యక్రమాల నిర్వహణ



పేట ప్రభుత్వాస్పత్రిలో రోగికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినప్పటికీ నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారని, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు పట్టణంలో శనివారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఉదయభాను గృహం నుంచి బైకులు, కార్లతో ర్యాలీగా వెళ్లి విలియంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి ఉదయభాను, పలువురు నేతలు నివాళులర్పించారు. స్థానిక చెరువుబజారు, బలుసుపాడు రోడ్, బస్టాండ్ వద్ద, బైపాస్ రోడ్ వైఎస్ సర్కిల్‌లో, కోదాడ రోడ్‌లో వైఎస్సార్ విగ్రహాలకు ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్న వారసుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనందరి ఆశీస్సులు అందిద్దామన్నారు. అప్పుడే వైఎస్సార్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు.

పండ్లు, రొట్టెల పంపిణీ..

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను ఎమ్మెల్యే ఉదయభాను పంపిణీ చేశారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, సచివాలయాల పట్టణ కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, ఖాదర్‌బాబు, పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకుమల్లి రాంబాబు, వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శి జుబేర్, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, పార్టీ ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బద్దూనాయక్, మొహిద్దీన్, ఎస్సీసెల్ నాయకులు దున్న దుర్గారావు, ఉప్పెల్లి ప్రసన్న, ప్రసాద్, కృపారావు, మల్లెల సాయి, తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటరెడ్డి



తుఫాన్ కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుగంచిప్రోలు: ప్రజల మనసెరిగిన పాలకుడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు మహానేత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించటంతో పాటు తుఫాన్ కాలనీలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, మండల పరిషత్ కార్యాలయ ఏఓ సిద్ధారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చాట్ల సుశీల, మండల ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బత్తుల వెంకటనర్సు పాల్గొన్నారు.



మండల పరిషత్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మాగల్లులో వైఎస్సార్ చిత్రపట్టం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కె.పొన్నవరం గ్రామంలో ఎంపీపీ గాంధీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

వత్సవాయి: మహానేత వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని భీమవరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వత్సవాయిలో ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసుపోగు దేవమణి, సర్పంచ్ భూక్యా సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకర రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. పోలంపల్లిలో సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, మక్కపేటలో గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల రమేష్, వేములనర్వలో సర్పంచ్ పాదిలి లక్ష్మీనారాయణ, మంగొల్లులో సామినేని లక్ష్మీనారాయణ, కన్నెవీడులో సర్పంచ్ చావా దుర్గారాణి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కొండబోలు బ్రహ్మం, రంగిశెట్టి ముత్తయ్య, పి.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లోని పలు గ్రామాల్లో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీ సెంటర్‌లో మహానేత విగ్రహానికి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మహానేత అభిమానులు నివాళులర్పించారు. మాగల్లు గ్రామంలో కేడీసీసీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. పెద్దవరం, చెర్వుకొమ్ముపాలెం, లింగాలపాడు, కొణతమాత్మకూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, రాఘవాపురం, సోమవరం, దాములూరు, అడవిరావులపాడు, మునగచర్ల, కంచల గ్రామాల్లో ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



పెనుగంచిప్రోలు టౌన్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పేటలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

సంక్షేమ పథకాల సారథి వైఎస్సార్

వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ అరుణకుమార్, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



నందిగామ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు జన సంక్షేమానికి సిసలైన నిర్వచనంగా నిలిచాయని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో, గాంధీ సెంటర్‌లో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మస్తాన్, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు. మండలంలోని కొడవటికల్లు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చందర్లపాడులో డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కస్తాల పున్నమ్మ, శాఖమూరు వెంకట కుమారి, కందుల నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: మండల గ్రామాల్లో శనివారం మహానేత వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిల్లకల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. షేర్‌మహ్మద్‌పేటలో పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పోచంపల్లి, అన్నవరం, అనుమంచిపల్లి, మల్కాపురం, గౌరవరం, అగ్రహారం, ముక్త్యాల గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు మహానేత విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బైక్ ర్యాలీలు నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. సర్పంచ్‌లు బూతుకూరి నాగిరెడ్డి, త్రివేణి నాయుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అన్నాబత్తుల శ్రీనివాసరావు, బాలసైదా, శ్రీనివాస్ రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు: మహానేత వర్ధంతి సందర్భంగా మండలంలోని పెద్దాపురం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి శనివారం శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



షేర్‌మహ్మద్‌పేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చందర్లపాడులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్



చిల్లకల్లు ఎస్సీ కాలనీలో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆకట్టుకున్న ట్రాక్టర్ ర్యాలీ..

జుజ్జూరు గ్రామంలో ఎమ్మెల్యే మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. పలువురు రైతులు మహానేత చిత్ర పటాలను ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ ఆకట్టుకుంది. నాయకులు ఆవుల రమేష్‌బాబు, కోటేరు ముత్తారెడ్డి, షేక్ షహనాజ్ బేగం, పూల రాంబాబు, పసుపులేటి సాయిబాబు, రమావత్ కోటి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగన్నాధపురంలో సర్పంచ్ బండి విజయ్‌పాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జ్ఞానారెడ్డి, అల్లూరులో సర్పంచ్ బందెల రాణి, పీఏసీఎస్ చైర్మన్ వేమిరెడ్డి మోహన్‌రెడ్డి, గూడెంమాధవరంలో ఎంపీటీసీ సభ్యురాలు బండి సీతామహాలక్ష్మి, సర్పంచ్ బండి సునీత, జయంతిలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, ఇప్పల కృష్ణారెడ్డి, పొన్నవరంలో సర్పంచ్ రాజశ్రీ, బోడవాడ, జమ్మవరంలో సర్పంచ్ శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, వెల్లంకిలో సర్పంచ్ హుసేన్‌బీ, ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి, కొణతాలపల్లిలో సర్పంచ్ నంద్రు సౌజన్య, ఎంపీటీసీ సభ్యురాలు అయిలూరి వెంకట్రావమ్మ, నర్సిరెడ్డి, పల్లంపల్లిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, చౌటపల్లిలో సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు మార్తమ్మ, కోట సంగయ్య, కోట రామారావు, చట్టన్నవరంలో సర్పంచ్ చలమల దుర్గారావు, నరసింహారావుపాలెంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, సర్పంచ్ దుర్గాదేవి, చెన్నారావుపాలెంలో సర్పంచ్ పత్తిపాటి మల్లికార్జునరావు, నందలూరులో జూపూడి బాబు, వీఅన్నవరంలో సర్పంచ్ జమ్ముల వరబాబు, శేషగిరిరావు ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు.

కంచికచర్లలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహానేత వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు వేమా సురేష్‌బాబు, నన్నపనేని నరసింహారావు, ఎంపీపీ మలక్ బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, పీఏసీఎస్ చైర్మన్ కాలవ వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దాపురంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కంచికచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు

ప్రభుత్వ విప్ ఉదయభాను



పేటలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అనే తారతమ్యాలు లేకుండా లంచాలు, వివక్షతకు తావు లేకుండా అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయభాను ముఖ్య అతిథిగా పింఛన్ల నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేట నియోజకవర్గ వ్యాప్తంగా 1847 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొత్త పెన్షన్లకు అర్హులను గుర్తించే పద్ధతి ఉండేది కాదని అన్నారు. లంచాలు, లేదంటే వివక్షతే కనిపించేదని, టీడీపీ నేతలతో కూడిన జన్మభూమి కమిటీలే అర్హులను గుర్తించేవి అన్నారు. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక అవ్వ తాతలతో పాటు దివ్యాంగులకు ఏ చిన్న కష్టం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

తిరువూరు: విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి చేపట్టిన స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం తిరువూరు మండలంలోని పాఠశాలల్లో శనివారం నిర్వహించారు. గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల, తిరువూరు రాజుపేట ఎంపీయూపీ స్కూలు, వామకుంట్ల స్కూళ్లలో స్వచ్ఛ పఖ్వాడా నిర్వహించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మైలవరం: మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ఎంపీపీ పాఠశాల హెచ్ఎం గోపాల్ తెలిపారు. 6వ వార్డులోని ఎంపీపీ పాఠశాలలో కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు హెచ్ఎం పేర్కొన్నారు.

భారతీయ ప్రమాణాలపై వ్యాసరచన పోటీలు

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని ఎస్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం స్టాండర్డ్ క్లబ్–1 ఆధ్వర్యంలో శనివారం భారతీయ ప్రమాణాలు, బ్యూరో ఆఫ్ ఇండియాపై అవగాహన సదస్సును నిర్వహించి అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవీపీ సిద్ధార్థ కళాశాల స్టాండర్డ్ క్లబ్ ఇన్‌చార్జి టీ శ్రీనివాస్, ఎస్ఆర్ఐ కళాశాల చైర్మన్ వెంకట్రావు, ప్రిన్సిపాల్ నాగభాస్కర్ మాట్లాడారు. భారతీయ ప్రమాణాలకు సంబంధించిన బ్యూరో ఆఫ్ ఇండియా అనేది దేశంలోని వివిధ ఉత్పత్తులు, సేవలకు నాణ్యమైన బెంచ్‌మార్కును సెట్ చేయడంలోను, నిర్వహించడంలోనూ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పలు అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, డైరెక్టర్ రోశయ్య, మెకానికల్ హెచ్‌వోడీ కె.ప్రసాదరావు, స్టాండర్డ్ క్లబ్ కో–ఆర్డినేటర్ ఆర్.విజయకృష్ణ పాల్గొన్నారు.

5, 7 తేదీల్లో విద్యార్థులకు పోటీలు

పటమట(విజయవాడతూర్పు):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ – అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5న స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం నాలుగో అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,7 తేదీల్లో నిర్వహించే ఈ దినోత్సవంలో 5వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో విద్యార్థులకు పోటీలు ఉంటాయి. ఆయా తేదీల్లో జరిగే కార్యక్రమంలోనగరవాసులు పాల్గొనాలని కోరారు.

దాసాంజనేయునికి సిందూర పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్):మాచవరందాసాంజనేయ స్వామివారి దేవాలయంలో శ్రావణ మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు విశేష అర్చనలుజరిగాయి. స్వామి వారికి ప్రీతికరమైన రోజుకావటంతో భక్తులుస్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు స్వామివారికి సిందూరం, ఆకుపూజలు నిర్వహించారు.

చనుబండలో డెంగీ జ్వరాలు లేవు

చాట్రాయి: మండలంలోని చనుబండలో డెంగీ జ్వరాలు లేవని ఏలూరు జిల్లా ఆరోగ్యశాఖాధికారి డి.ఆశ తెలిపారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన పర్సా శ్రీనివాసరావు అనే వ్యక్తికి ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడుతూ సుగర్ లెవెల్స్, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వలన విజయవాడ ఆంధ్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. గ్రామంలో వైద్య సిబ్బందితో ప్రతి ఇంటికి సర్వే చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.